పీవీ విగ్రహ ప్రతిష్ఠాపనకు సహకరించాలి

కలెక్టర్‌ను సత్కరిస్తున్న రవీందర్‌రావు

లింగాలఘనపురం, డిసెంబర్ 3 : దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాను తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెల్లుట్ల రవీందర్ రావు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం కలెక్టర్‌ను కలిసి సత్కరించారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట నాయకులు బబ్బూరి లక్ష్మీనారాయణ ఉన్నారు.

నర్మెట పీహెచ్‌సీకీ 108, 102 వాహనాలు

నర్మెట, డిసెంబర్ 3: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108, 102 వాహనాలను కేటాయించినట్లు మండల ఇన్‌చార్జి వైద్యులు ప్రసన్నకృష్ణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండలానికి 108 వాహనం అవసరం ఉన్నందున ప్రభుత్వం కేటాయించిందన్నారు. త్వరలోనే వీటిని అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

9న ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలి

పాలకుర్తి/బచ్చన్నపేట/తరిగొప్పుల, డిసెంబర్ 3: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు బైకాని ఐలేశ్, ప్రధాన కార్యదర్శి జిట్టవేని రమేశ్ యాదవ్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజు, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గొర్రెల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బచ్చన్నపేట, తరిగొప్పులలో తహసీల్దార్లకు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎంటె శ్రీనివాస్, దొరగొళ్ల బిక్షపతి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

దేవరుప్పుల, డిసెంబర్ 3: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఎన్నికలు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా డీ గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పీ రాజేంద్రప్రసాద్, నిరంజన్, కార్యదర్శులుగా ఈ రమేశ్, సీహెచ్ జ్యోతి, జే జ్ఞానానంద కీర్తి, హరీశ్‌బాబు, ఎల్లయ్య, కోశాధికారిగా ఆర్ సుర్జీత్, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్ సురేశ్‌బాబు, మాధవి ఎన్నికయ్యారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగ సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యగు శ్రీ నట్ల వెంకటేశ్వర్లు తండ్రి: సోమయ్య, వయస్సు: 52 సం.లు., వృత్తి: కూలి, ప్రస్తుత నివాసం: ఇ.నెం.12-15-150/4/బి, విజయపురికాలని, తార్నాక, లాలాగూడ, హైదరాబాద్, పర్మనెంటు అడ్రస్: తాటికొండ గ్రామం, స్టేషనుపూర్ మం., జనగామ జిల్లా గారి పూర్వీకులు సంపాదించిన ఆస్తి ఇల్లు నెం. 2-8 విస్తీర్ణం 500 చ.గ.లు. తాటికొండ గ్రామంలో గలదు వారి కుటుంబ ఉమ్మడి ఆస్తిగా ఉన్నది, అట్టి ఇల్లును వారు ఇప్పటివరకు పంచాటు చేసుకోలేదు, కాని అట్టి ఇల్లును నా క్లయింటుకు తెలువకుండా, మోసపూరితంగా, అక్రమంగా ఇతరులకు అమ్మడానికి ప్రయత్నించుచున్నాడు, ఇట్టి విషయమై అమ్మకాలు కొనుగోలు చేయవద్దని ఇంతకుముందు లీగల్ నోటీస్ కూడా పంపడమైనది, అయినప్పటికి నా క్లయింటు తమ్ముడుయగు నట్ల అశోక్ తప్పుడు సమాచారంతో ఇతరులకు అక్రమంగా చట్టవిరుద్ధంగా అమ్మటకు ప్రయత్నించుచున్నాడని నా క్లయింటుకు తెలియచ్చింది. కావున పైన పేర్కొనిన ఇల్లును ఎవరైన వ్యక్తులు క్రయవిక్రయాలు జరిపిన ఎడల నాయొక్క క్లయింటు తీసుకొనబోయే సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము. అట్టి ఇల్లుకు హద్దులు: తూర్పు: చీటూరి ఎల్లయ్య గారి ఇల్లు, పడమర: చొక్కం రాజేందర్ గారి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గోషికొండ రాజేందర్ మరియు ఇతరుల ఇల్లు.
జనగామ, తేది : 03-12-2024
Sd/- **చాట్ల నర్సింగరావు** B.A., LL.B.,
అడ్వకేట్, R/o Geetha Nagar Jangaon,
Jangaon Dist. Cell: 9989725834

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఆర్ఎం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : జనగామ రైల్వే స్టేషన్‌ను మంగళవారం సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం) భరతీశ్ కుమార్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను డీఆర్ఎం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ జనగామ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో పాటు స్టేషన్ మాస్టర్, ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి : కలెక్టర్

జనగామలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

దేవరుప్పులలో మాట్లాడుతున్న ఎంఈవో

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక ఓం సాయి గార్డెన్‌లో మహిళా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా, విశిష్ట అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున హాజరై దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ 'అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి' అనే థీమ్‌తో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2024 వేడుకలు జరుపుకోవడం హర్షణీయమని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దివ్యాంగులైన ఉద్యోగులు తమ సామర్థ్యానికి మించి ఉత్తమ సేవలందించారని కొనియాడారు. పారా ఒలింపిక్స్‌లో మన రాష్ట్రానికి చెందిన దివ్యాంగులు అద్భుతమైన ప్రతిభకనబరిచారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జమున మాట్లాడుతూ దివ్యాంగులకు ఆత్మస్థైర్యం ఉంటుందని తెలిపారు. వారు తలుచుకుంటే ఏ రంగంలోనైనా రాణించగలరని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు మహిళా శక్తి క్యాంటీన్‌లు కేటాయించాలని కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీ పనులకు వెళ్తున్న దివ్యాంగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలతో పాటు నగ దు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి దోర్నాల ఫ్లోరెన్స్, డీఆర్డీవో వసంత, అదనపు డీఆర్డీవో చంద్రశేఖర్, దివ్యాంగుల సంఘం నాయకులు తాళ్లపల్లి కుమార్, పంతులు ప్రభాకర్, బొట్ల సుమతి, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనివ్వాలి : ఎంఈవో

దేవరుప్పుల : దివ్యాంగులను ప్రోత్సహించాల్సిన అ వసరం సమాజంపై ఉందని మండల విద్యాశాఖాధికారి గుంటిపల్లి కళావతి అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక వసతులు, సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటేశ్వర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోలి రవీందర్‌రెడ్డి, సీఆర్‌పీలు యాకస్వామి, రాంచందర్, మంజుల, నర్సింహులు, ఏ లేంద్ర పాల్గొన్నారు.

చాగల్లు వాటర్ ప్లాంట్ వద్ద దివ్యాంగులతో గ్రామస్తులు

దివ్యాంగులకు ఉచితంగా మినరల్ వాటర్

స్టేషన్ ఘన్‌పూర్ : దివ్యాంగులకు ఉచితంగా మినరల్ వాటర్ అందించాలని వాటర్ ప్లాంట్ కమిటీ తీర్మానం చేసింది. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని చాగల్లులో దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. దివ్యాంగులకు రోజుకు మినరల్ వాటర్ క్యాన్ అందించాలని వాటర్ ప్లాంట్ కమిటీ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ప్లాంట్ కమిటీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గాండ్ల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి కనకం రమేశ్, కార్యదర్శి ఇనుగాల నర్సింహారెడ్డి, కోశాధికారి బాస్కుల ఎల్లయ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లించాలని పలువురు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఆర్‌టీయూ అనుబంధ లింగాలఘనపురం మహిళా కార్మికులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖలీదా బేగం, గుగులోత్ రంగమ్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కొన్నేళ్లుగా పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించడం ఆపాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కోడి గుడ్లు, కూరగాయలకు ప్రభుత్వం ఇస్తున్న రేట్లను పెంచాలన్నారు. పెం డింగ్‌లో ఉన్న బ్రేక్‌ఫాస్ట్ బిల్స్, వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బ్రేక్‌ఫాస్ట్ బిల్స్, వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు నర్సింగం, కడకంచి లక్ష్మి, ఉప్పలయ్య, మంజుల, నాగమ్మ, లావణ్య, కవిత, సువర్ణ, సోమలక్ష్మి, వరలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

సిద్ధేశ్వరాలయంలో పూజలు

బచ్చన్నపేట, డిసెంబర్ 3 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని సందర్శించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో జేసీకి స్వా గతం పలికారు. అర్చకులు సదాశివుడు, మహేశ్వుడు, సిబ్బంది గంగం భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు ప్రజా ప్రతినిధులు, అధికారులకు క్రీడా పోటీలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం 8.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్రికెట్, బ్యాడ్మింటన్, రన్నింగ్, మహిళలకు లెమెన్ స్పూన్, క్యారమ్స్, చెస్ అండ్ మ్యూజికల్ చైర్ పోటీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల వారు జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి కార్యాలయం సెల్ నంబర్ 96521 97323కి ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

జీపీ సిబ్బంది వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

బచ్చన్నపేట, డిసెంబర్ 3 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సం ఘం నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, ప్రభాకర్, నాగయ్య, బాబుగౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో మల్లికార్జున్‌కు వినతిపత్రం అందించారు. ఆన్‌లైన్ ప్రకియలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి కమిషనర్‌కు పంపిన జాబితాలో కొందరి పేర్లు లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. జాబితాలో ఎక్కువ పేర్లు వచ్చినా జనాభా ప్రకారమే ఆన్‌లైన్ చేస్తామని ఎంపీడీవో చెప్పడంతో ఎవరి పేర్లు తొలగించాలి, ఎవరివి కలుపాలో తెలియక కార్యదర్శులు నానా పాట్లు పడుతున్నారని అన్నారు. తనకు డీపీవో నుంచి వచ్చిన జాబితా ప్రకారమే ఆన్‌లైన్ చేస్తామని ఎంపీడీవో చెప్పడంతో ఉద్యోగులు అసంతృప్తికి గురయ్యారని వారు పేర్కొన్నారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి వివరణ కోరగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వారి వివరాలు నమోదు చేయాలని ఆదేశాలిచ్చామని అన్నారు. కారోబార్లు శ్రీనివాస్, సురేశ్, ఆశోక్, రాజు, లలిత, శ్యామల, సిబ్బంది నర్సయ్య, సుధాకర్, బుచ్చయ్య, ప్రభాకర్, మల్లమ్మ, భాగ్య, యాదయ్య, యాదగిరి, ఎల్లమ్మ , పర్శయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు

కేజీబీవీ విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తరిగొప్పుల, డిసెంబర్3 : గురుకులాలు, కస్తూర్బా పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, మెరుగైన వసతులు కల్పించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గదరాజు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫలితంగా పుడ్‌పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుంటే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్, చెన్నూరి సంజీవ, దామెర ప్రభుదాస్, అంకం రా జారా ం, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, సాయిల్ల రాజు, ఖా తా టోని, జితేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సులబ్ కాంప్లెక్స్‌కు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ

దేవరుప్పుల, డిసెంబర్ 3: మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన సులబ్‌కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలాలను పరిశీలించినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం పీహెచ్‌సీ పరిసరాలు, కామారెడ్డిగూడెం బస్టాండ్, దేవరుప్పుల బస్టాండ్ స్థలాలను పరిశీలించినట్లు వివరించారు. కాగా దేవరుప్పుల బస్టాండ్‌లో సులబ్‌కాంప్లెక్స్ నిర్మాణానికి అనుకూలంగా ఉందని ఆయన తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ వెల్లడించారు.

44 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ సీజ్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ ఏరియాలో అక్రమంగా రవాణా చేస్తున్న 44 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌తో పాటు బాధ్యులైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. నిందితుల నుంచి టాటా ఇంట్రా వెహికల్, టాటా జస్ట్ కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అర్బన్ ఎస్సై చెన్నకేశవులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

నేడు జిల్లా వ్యాప్తంగా 'పరఖ్' జాతీయ సర్వే పరీక్ష

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : జిల్లాలో 3, 6, 9వ తరగతి చదివే విద్యార్థులకు బుధవారం ఉదయం 10.30 గంటలకు 'పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్' జాతీయ సర్వే పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా అకాడమిక్ అండ్ మానిటరింగ్ ఆఫీసర్ బొమ్మనబోయిన శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు, అవగాహన నైపుణ్యాలు, వివిధ సబ్జెక్టుల్లో విద్య ప్రగతితో పాటు వారిలో విమర్శనాత్మక ఆలోచన విధానాన్ని అంచనా వేసి దానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యా ప్రణాళికలు రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'పరఖ్-రాష్ట్రీయ సర్వేక్షణ్' పరీక్ష నిర్వహిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని 52 ప్రభుత్వ, 40 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 2186 మంది ఈ పరీక్షకు హాజరవుతారని తెలిపారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

గ్రామాల్లో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

పాలకుర్తి, డిసెంబర్ 3: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో లూజ్ లైన్ల సమస్య ఉందని రైతులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో అవసరమైన చోట సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు.రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యుత్ అధికారులు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. పాలకుర్తి మండలంలో 400 మిడిల్ స్తంభాలు, కొడకండ్లలో 300 మిడిల్ స్తంభాలు వేయాలని సూచించారు. పాలకుర్తి మండలంలోని తొర్రూరు(జే), ముత్తారం, మల్లంపల్లి గ్రామాల్లో నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతామన్నారు. ఆనంతరం మండల కేంద్రంలోని 133/11కేవీ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాదైన సందర్భంగా కార్యకర్తలతో కలిసి క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఆనంతరం పాలకుర్తి, కొడకండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. డీఈ రాంబాబు, ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు రణధీర్‌రావు, సత్తయ్య, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, దరావత్ సురేశ్, నల్ల శ్రీరాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, నాయకులు రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, రాంబాబు, మన్వీత, ఏవో గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

సందీప్ (ఫైల్)

దేవరుప్పుల, డిసెంబర్ 3: మండలంలోని కోలుకొండకు చెందిన బాషింపల్లి సందీప్(28) కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కోలుకొండకు చెందిన బాషింపల్లి సందీప్‌కు నాలుగేళ్ల క్రితం వివాహం కాగా నిరుద్యోగిగా ఉంటున్నాడు. ఏదైనా పనిచేయాలని సందీప్‌ను తలిదండ్రులు, భార్య కోరగా మనస్తాపానికి గురై గత నెల 27న గడ్డి మందు తాగాడు. ఈ నేపథ్యంలో బాధితుడిని జనగామలోని ఏరియా దవాఖానలో చేర్చగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రోహిత్‌సింగ్

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు, డిసెంబర్ 3 : స్టేషన్‌ఘన్‌పూర్‌తోపాటు చిల్పూరు మండలంలోని మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సన్నధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవడం లేదని వివరించారు. దీనిపై స్పందించిన రోహిత్‌సింగ్ ఫోన్‌లో మిల్లర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఏమేరకు ధాన్యం కొనుగోలు చేశారనే వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఏపీఎం రమేశ్, రైతులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, పొన్న రాజయ్య, చింత రాజయ్య పాల్గొన్నారు.

శ్రవణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మ్యూజిక్ టీచర్‌కు ఘన సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 3 : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్‌లో మ్యూజిక్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రవణ్‌కుమార్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. శ్రవణ్‌కుమార్ పుట్టుకతో అంధుడైనా మానసికంగా కుంగిపోకుండా మ్యూజిక్‌లో డిప్లొమా చేసి విద్యార్థులకు సంగీతం నేర్పిస్తున్నారని హెచ్ఎం కుసుమ.రమేశ్ తెలిపారు. అంగవైకల్యం శరీరానికేగాని మనసుకు, ఆలోచనకు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, శ్రీనాథ్, కొండరవి, యాదగిరి, శ్రీకాంత్, కృష్ణవేణి, వసంతకుమారి, రాధాకృష్ణ, లక్ష్మీప్రసాద్, శర్మ, నళిని తదితరులు పాల్గొన్నారు.

బోధన సిబ్బంది కోసం దరఖాస్తుల ఆహ్వానం

జఫర్‌గఢ్, డిసెంబర్ 3 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫిజిక్స్, హిందీ బోధించేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిజిక్స్ బోధించేందుకు ఎంఎస్సీ ఫిజిక్స్ అర్హత ఉండాలని, వేతనం రూ.21 వేలు, హిందీ బోధించేందుకు హెచ్‌పీటీ ఉండాలని, వేతనం రూ.18 వేలు ఇవ్వడఇస్తారని తెలిపారు. ఆసక్తి గలవారు విద్యార్హత ధృవీకరణ పత్రాలతో పాఠశాలలో హాజరు ఆమె సూచించారు

మంతానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజయ్య

మృతుడి కుటుంబానికి రాజయ్య పరామర్శ

చిల్పూరు, డిసెంబర్ 3 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ బానోత్ కిమాన్ తండ్రి మంతానాయక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ